**Singers:** Kay Kay **Music Director:** Devi Shri Prasad

---

ఉప్పెనంత ఈ ప్రేమకి.. గుప్పెడంత గుండె ఏమిటో.. చెప్పలేని ఈ హాయికి భాషే ఎందుకో...

తియ్యనైన ఈ .. ఉప్పునీరు కంట దేనికో.. రెప్పపాటు దూరానికే విరహం ఎందుకో...

నిన్ను చూసే ఈ కళ్ళకి, లోకమంతా ఇంక ఎందుకో.. రెండు అక్షరాల ప్రేమకి ఇన్ని శిక్షలెందుకో..

ఐ లవ్ యు..నా ఊపిరి ఆగిపోయినా.. ఐ లవ్ యు..నా ప్రాణం పోయినా ఐ లవ్ యు...||2||

|| ఉప్పెనంత||

కనులలోకొస్తావు.. కలలు నరికేస్తావు.. సెకనుకోసారైనా చంపేస్తావు..

మంచులా ఉంటావు.. మంటపెడుతుంటావు.. వెంట పడి నా మనసు మసి చేస్తావు....

తీసుకుంటే నువ్వు ఊపిరి.. పోసుకుంటా ఆయువే చెలి.. గుచ్చుకోకు ముళ్ళులా మరీ.. గుండెల్లో సరాసరి...

ఐ లవ్ యు... నా ఊపిరి ఆగిపోయినా.. ఐ లవ్ యు... నా ప్రాణం పోయినా

|| ఉప్పెనంత||

చినుకులే నిను తాకి, మెరిసిపోతానంటే, మబ్బులే పోగేసి కాల్చెయ్యనా..

చిలకలే నీపలుకు, తిరిగి పలికాయంటే, తొలకరే లేకుండా పాతెయ్యనా. ..

నిన్ను కోరి పూలు తాకితే, నరుకుతాను పూల తోటనే,

నిన్ను చూస్తే ఉన్న చోటనే, తోడేస్తా ఆ కళ్ళనే...

ఐ లవ్ యు... నా ఊపిరి ఆగిపోయినా.. ఐ లవ్ యు... నా ప్రాణం పోయినా||2||

|| ఉప్పెనంత||

www.telugulyrics.org



Contributed By: Janjarla Dinesh Kumar